జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
వరంగల్
హనుమకొండ | మహబూబాబాద్ | జయశంకర్ భూపాలపల్లి | ములుగు | జనగాం
ఆదివారం 16,ఫిబ్రవరి, 2025 www.prajajyothinews.com పేజీలు : 9

# జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ విజేత సీతంపేట

వివరాలు 2

- అత్యుత్తమ ఆటనీ కనబరిచిన సీతంపేట, మర్రిగూడెం, గంధపల్లి



# పదో తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ డా.సత్య శారద

2



**వరంగల్ సిటీ, ఫిబ్రవరి15 (ప్రజాజ్యోతి):**
అధికారులంతా సమన్వయంతో పనిచేస్తూ పదో తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ విసి సమావేశ మందిరంలో పదో తరగతి పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై జిల్లా అధికారుల సమన్వయ కమిటీ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మార్చి 21నుంచి ఏప్రిల్ 4 వరకు జరిగే పదో తరగతి పరీక్షలను సజావుగా ఎటువంటి సమస్యలు తలెత్తకుండా నిర్వహించాలన్నారు. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తారని, పదో తరగతి పరీక్షలకు సంబంధించి జిల్లాలో 49 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని, 9237 మంది విద్యార్థులు హాజరు కానున్నట్టు తెలిపారు.

## గురుకుల విద్యార్థులకు మెనూ ప్రకారం

# నాణ్యమైన భోజనాన్ని అందించాలి

- ఆకస్మిక తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్
- జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి



**ఆత్మకూరు, ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి):**
గురుకుల పాఠశాల విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎ వెంకట్ రెడ్డి అన్నారు.శనివారం హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం పెద్దాపూర్ లోని మహాత్మా జ్యోతి బాపూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను జిల్లా అదనపు కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థులు తాగునేటి కోసం ఏర్పాటు చేసిన కుళాయిల వద్ద అపరిశుభ్రంగా ఉండటంతో సిబ్బందిని మందలించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు వండిన భోజనాన్ని పరిశీలించారు. సాంబారును పరిశీలించారు. విద్యార్థినుల భోజనానికి సంబంధించిన మెనూ.. వివరాలు 2లో...

## అన్నదాతను మోసం చేస్తున్న

# బహుళ జాతి కంపెనీలు



- మొక్కజొన్న విత్తన కంపెనీలపైన నిఘా ఉంచాలి
- రైతులకు నష్ట పరిహారంగా లక్ష యాభై వేలు చెల్లించాలి
- వ్యవసాయ అధికారుల పైన చర్యలు తీసుకోవాలి
- ఏఎన్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు నరసింహమూర్తి డిమాండ్
- గవర్నర్ కు లేఖ రాస్తానని స్పష్టికరణ

వివరాలు 2లో..

**వెంకటాపురం,ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి) :**

ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఒప్పంద వ్యవసాయం పేరుతో విదేశీ విత్తన బహుళ జాతి కంపెనీలు ఏజెన్సీ రైతులను నట్టేట ముంచుతున్నాయని ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి ఆగ్రహం వ్యక్తం చేశారు.బాండ్ మొక్కజొన్న వ్యవసాయం అంటే కంపెనికి రైతులకు మధ్య జరిగే ఒప్పందం అన్నారు.కానీ రైతులకు కంపెనికి మధ్య దళారులు ఎందుకని నర్సింహా మూర్తి అన్నారు.శనివారం బర్లగూడెం, మొరుమూరు గ్రామపంచాయతీలకు చెందిన రైతులు నర్సింహా మూర్తిని కలిసి తమగోడు వెళ్ళబుచ్చినట్లు ఆయన మీడియాకు తెలిపారు.

# సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి...

- పబ్లిక్ గార్డెన్ నుండి గిరిజన భవన్ వరకు ర్యాలీ..
- ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య..

2



# అన్నదాతను మోసం చేస్తున్న బహుళ జాతి కంపెనీలు

- మొక్కజొన్న విత్తన కంపెనీలపైన నిఘా ఉంచాలి
- రైతులకు నష్ట పరిహారంగా లక్ష యాభై వేలు చెల్లించాలి
- వ్యవసాయ అధికారుల పైన చర్యలు తీసుకోవాలి
- ఏఎన్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు నరసింహమూర్తి డిమాండ్
- గవర్నర్ కు లేఖ రాస్తానని స్పష్టికరణ



**వెంకటాపురం,ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఒప్పంద వ్యవసాయం పేరుతో విదేశీ విత్తన బహుళ జాతి కంపెనీలు ఏజెన్సీ రైతులను నట్టేట ముంచుతున్నాయని ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి ఆగ్రహం వ్యక్తం చేశారు.బాండ్ మొక్కజొన్న వ్యవసాయం అంటే కంపెనికి రైతులకు మధ్య జరిగే ఒప్పందం అన్నారు.కానీ రైతులకు కంపెనికి మధ్య దళారులు ఎందుకని నర్సింహా మూర్తి అన్నారు.శనివారం బర్లగూడెం,మొరుమూరు గ్రామపంచాయతీలకు చెందిన రైతులు నర్సింహా మూర్తిని కలిసి తమగోడు వెళ్ళబుచ్చినట్లు ఆయన మీడియాకు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..హైటెక్ మొక్కజొన్న విత్తనాలు రైతులకు ఇచ్చి హైటెక్ మోసం చేశారని అన్నారు.హైటెక్ మొక్కజొన్న విత్తనం 250 ఎకరాల్లో సాగుచేస్తే గింజలు ఎక్కలేదని రైతులు అందోళన వ్యక్తం చేస్తున్నారని అన్నారు.ఎకరానికి నాలుగు నుండి ఐదు టన్నులు దిగుబడి వస్తుందని వెంకటాపురానికి చెందిన ఒక దళారీ విత్తనాలు ఇచ్చినట్లు రైతులు తెలుపుతున్నట్లు వివరించారు.కానీ క్షేత్ర స్థాయిలో ఒక్కటన్ను కూడా వచ్చే పరిస్థితి లేదని వాపోతున్నారని తెలిపారు.ఏజెన్సీని ఒక ప్రయోగ శాలాగా మార్చి విదేశీ నూతన వంగడాలను ఇక్కడ ప్రయోగం చేస్తున్నారని మండిపడ్డారు.కొత్త వంగడాలను ఇక్కడ భూముల్లో ట్రైయల్ వేసి సక్సెస్ అయితే మళ్ళీ విదేశాలకి తీసుకుళ్తున్నారని,అక్కడి దేశాల్లో ఈ విధంగా భూముల్లో ప్రయోగాలు చేయడం చట్ట విరుద్ధం అన్నారు.ఇండియాలో మారుమూల ప్రాంతాలను ఎంచుకొని విత్తన చట్టాలకు విరుద్ధంగా రైతుల చేత ప్రయోగాలు చేపించడం నేరం అన్నారు.అమాయక రైతులను ప్రతియేటా మొక్కజొన్న పేరుతో కోట్ల రూపాయలకు ముంచు తున్నారని అన్నారు.డీలర్స్ రైతుల దెగ్గర పట్టా జిరాక్స్ లు,ఆధార్,బ్యాంక్ అకౌంట్స్ తీసుకొని కంపెనీ ఇచ్చే కోట్ల రూపాయలు దండుకుంటున్నారని ధ్వజం మెత్తారు.కమిషన్స్ కోసం విజయంతంగాని విత్తనాలను రైతులకు అంటగట్టి కోట్ల రూపాయలు దళారులు కూడగట్టు కోవడం పైన ఆయన మండిపడ్డారు.విజయవంతం అయిన విత్తనాలు ఇస్తే దళారులకు పెద్దమత్తంలో డబ్బులు రావని ఈ అఘాయిత్యానికి పాల్పడుతున్నట్లు తెలియజేసారు.ఫెయిల్ అయిన విత్తనాల ద్వారా వచ్చే కోట్ల రూపాయలకోసం ఈ దారుణాలకు ఒడిగడుతున్నట్టు వివరంచారు.రైతుల భూములను రైతులకే తెలియకుండా తీసుకొని వాళ్ళ భూముల్లో వాళ్లనే కూలీలను చేసి శ్రమ దోపిడీ చేస్తున్నారని అన్నారు.వ్యవసాయ అధికారులు చేతివాటం చూపెట్టబట్టే దళారులు మోసాలకు పాల్పడుతున్నారని విమర్శించారు.నకిలీ విత్తనాలు తెచ్చి రైతులకు మాయమాటలు చెప్పి మోసం చేస్తూ ఉంటే వ్యవసాయ అధికారులు నిద్ర పోతున్నారా అని నిలదీశారు.వ్యవసాయ అధికారుల అలసత్వం కారణంగానే కొన్నేళ్లుగా ఈ అక్రమ ఒప్పంద వ్యవసాయం జరుతొందని అన్నారు.మండల వ్యవసాయ విస్తరణ అధికారి,అసిస్టెంట్ డైరెక్టర్,డిప్యూటీ డైరెక్టర్,జాయింట్ డైరెక్టర్,కమిషనర్ ఆపైన సెక్రెటరీ వీళ్లందరి పైన వ్యవసాయ మంత్రి వీళ్లంతా ఏమి చేస్తూ ఉన్నట్టని ప్రశ్నించారు.అధికారుల అలసత్వం కారణంగానే ఇలాంటి మోసాలకు అవకాశం ఏర్పడుతులోందని అన్నారు.నకిలీ విత్తనాలు,నకిలీ పురుగు మందులు,నకిలీ ఎరువులు రైతులకు అంటగట్టి రైతుల ఆత్మ హత్యలకు కారకులు అవుతున్నారని అన్నారు.ఎద్దేడ్చిన వ్యవసాయం,రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడదు అని అన్నారు.వ్యవసాయ శాఖా అధికారుల పైన తక్షణమే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ దివాకర టి ఎస్ ని కోరారు.ఎకరానికి లక్ష యాభై వేల రూపాయలు నష్టపరిహారం ఎకరానికి యాభై వేల రూపాయలు భూమి కౌలు కంపెనీ నుండి ఇప్పించాలని నర్సింహా మూర్తి డిమాండ్ చేశారు.నకిలీ విత్తన చట్టం1966 ప్రకారం కంపెనీ పైన,దళారుల పైన కఠిన చర్యలు తీసుకోవాలని ములుగు జిల్లా కలెక్టర్ ను కోరారు.ఎస్సి,ఎస్టీ కమిషన్ కు,మానవ హక్కుల కమిషన్ కు,రాష్ట్ర గవర్నర్ కు త్వరలోనే లేఖ రాయనున్నట్లు నర్సింహా మూర్తి ప్రకటించారు.ఈ కార్యక్రమంలో బర్లగూడెం,మొరుమూరు రైతులు పాల్గొన్నారు.

# పదో తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ డా. సత్య శారద**



**వరంగల్ సిటీ, ఫిబ్రవరి15 (ప్రజాజ్యోతి):** అధికారులంతా సమన్వయంతో పనిచేస్తూ పదో తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ విసి సమావేశ మందిరంలో పదో తరగతి పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై జిల్లా అధికారుల సమన్వయ కమిటీ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మార్చి 21నుంచి ఏప్రిల్ 4 వరకు జరిగే పదో తరగతి పరీక్షలను సజావుగా ఎటువంటి సమస్యలు తలెత్తకుండా నిర్వహించాలన్నారు. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తారని, పదో తరగతి పరీక్షలకు సంబంధించి జిల్లాలో 49 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని, 9237 మంది విద్యార్థులు హాజరు కానున్నట్టు తెలిపారు. వీరిలో 5107 మంది రెగ్యులర్ విద్యార్థులు కాగా 4130 మంది ప్రైవేటు విద్యార్థులున్నారు. ప్రతి కేంద్రానికి ఒక చీఫ్ సూపరింటెండెంట్ ను, డిపార్ట్మెంటల్ అధికారిని, 550 ఇన్విజిలేటర్లను ఫ్లయింగ్ స్క్వాడ్ లను నియమించామని అన్నారు. 17 రూట్ లను ఏర్పాటు చేసి రూట్ ఆఫీసర్లను నియమించామని కలెక్టర్ తెలిపారు. స్ట్రాంగ్‌రూమ్, పరీక్షా కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్ సెక్షన్ విధించి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని కలెక్టర్ పోలీసులను ఆదేశించారు. పరీక్షల సమయంలో ఆయా కేంద్రాల పరిసరాల్లో జిరాక్సు షాపులు మూసివేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద అత్యవసర మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ఆశ వర్కర్లు, ఏఎన్ఎంలు, సిబ్బందిని అందుబాటులో ఉంచాలని డీఎంహెచ్‌వో కు సూచించారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులు సరైన సమయంలో పరీక్షాకేంద్రాలకు చేరుకునే విధంగా బస్సులను నడిపించాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద మంచినీరు, పారిశుధ్యం కల్పించాలని మునిసిపల్, పంచాయతీ అధికారులను ఆదేశించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా ఎన్పీడీసిఎల్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్ష ముగిసిన తరువాత జవాబు పత్రాలను నిర్దేశించిన స్పాట్ వాల్యుయేషన్ సెంటర్‌కు చేర్చేలా పోస్టల్ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. అధికారులంతా సమన్వయంతో పనిచేస్తూ పదో తరగి పరీక్షలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డీఆర్వో విజయలక్ష్మి, డీఈఓ జ్ఞానేశ్వర్, డిఎం హెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు, టిజి ఆర్టీసీ డిపో మేనేజర్ మోహన్, బల్దియా అదనపు కమిషనర్ జోనా, పోలీస్ సిఐ రాజు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.13

# గురుకుల విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలి..



**ఆత్మకూరు, ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి):** గురుకుల పాఠశాల విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎ వెంకట్ రెడ్డి అన్నారు.శనివారం హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం పెద్దాపూర్ లోని మహాత్మా జ్యోతి బాపూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను జిల్లా అదనపు కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థులు తాగునేటి కోసం ఏర్పాటు చేసిన కుళాయిల వద్ద అపరి శుభ్రంగా ఉండటం తో సిబ్బందిని మందలించారు.ఈ సందర్భంగా విద్యార్థినులకు వండిన భోజనాన్ని పరిశీలించారు. సాంబారును పరిశీలించారు. విద్యార్థినుల భోజనానికి సంబంధించిన మెనూ పట్టికను పరిశీలించారు. మెనూ ప్రకారం విద్యార్థినులకు భోజనం అందిస్తున్నారా అని పాఠశాల ప్రిన్సిపల్, అధ్యాపకుల ను అదనపు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. తరగతి గదులను పరిశీలించి విద్యార్థినులతో మాట్లాడారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థినులు బాగా చదువుకోవాలన్నారు. పరకాల ఆర్డీవో డాక్టర్ కే నారాయణ, ఆత్మకూర్ తహసీల్దార్ జగన్మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ విజేత సీతంపేట

**- అత్యుత్తమ ఆటనీ కనబరిచిన సీతంపేట,మర్రిగూడెం, గంధపల్లి**

**గార్ల,ఫిబ్రవరి 15(ప్రజా జ్యోతి) :** గార్ల మండల పరిధిలోని సీతంపేట గ్రామంలో సీతంపేట ప్రీమియర్ లీగ్ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ లో సీతంపేట జట్టు అత్యుత్తమ ప్రదర్శనగావించి ప్రధమ స్థానం గెలుచుకుంది. శనివారం సీతంపేట గ్రామంలో సమ్మక్క సారక్క జాతరను పురస్కరించుకొని నిర్వహించిన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ లో మర్రిగూడెం సీతంపేట గ్రామాల జట్ల మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో సీతంపేట జట్టు అత్యుత్తమ ప్రదర్శన చేసి విజేతగా నిలవగా మర్రిగూడెం జట్టు ద్వితీయ స్థానంలో నిలిచింది. తృతీయ స్థానం గంధంపల్లి కైవసం చేసుకోగా చతుర్థ స్థానం కొత్తపేట జట్టు కైవసం చేసుకున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.ప్రధమ ద్వితీయ, తృతీయ చతుర్థ బహుమతులు గెలుచుకున్న జట్లకు ఊరుగొండ శ్రీనివాసరావు, భూక్య భద్రు స్వామి,మాలోత్ హనుమంతు, భూక్య నరేష్ లు ముఖ్య అతిధిలు గుండా వెంకట్ రెడ్డి, మాలోత్ శివనాయక్, హతిరామ్ నాయక్, శంషాద్ బేగం వెంకట్ లాల్ చేతుల మీదుగా బహుమతులను అందించారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు భూక్య సర్వేష్,మాలోత్ భాస్కర్ ,తదితరులు ,గ్రామ పెద్దలు క్రీడాకారులు పాల్గొన్నారు.

# సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి...

**- పబ్లిక్ గార్డెన్ నుండి గిరిజన భవన్ వరకు ర్యాలీ.. - ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య..**



**హనుమకొండ జిల్లా ప్రతినిధి: ఫిబ్రవరి 15, ప్రజా జ్యోతి.** శ్రీ శ్రీ శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవం, మహాభోగ్ భండారో కార్యక్రమం శనివారం ఉదయం హనుమకొండ గిరిజన భవన్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముందుగా శ్రీ శ్రీ శ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాన్ని పురస్కరించుకొని ఉదయం హనుమకొండ పబ్లిక్ గార్డెన్ నుండి గిరిజన భవన్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం గిరిజన భవన్ లో జరిగిన కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ముఖ్య అతిథిగా పాల్గొని సంతు సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి, పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రకృతి సంరక్షణ, అడవులను కాపాడుకోవడం అన్ని సామాజిక వర్గాలను సమానత్వం కోసం కృషి చేశారు, వారి ఆశయాలను అందరం అనుసరించాలని, అన్నారు. వరంగల్ వెస్ట్ నియోజక వర్గం, పరకాల నియోజకవర్గం కమిటీలు ఏర్పాటు చేసుకొని సంతు సేవాలాల్ జయంతి ఉత్సవాలను నిర్వహించుకుంటున్నామని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ రెవెన్యూ డివిజనల్ అధికారి రమేష్ రాథోడ్, కాజీపేట తాసిల్దార్ బావ్ సింగ్, హనుమకొండ తాహసిల్దార్ శ్రీపాల్ రెడ్డి మరియు సేవాలాల్ ఉత్సవ కమిటీ సభ్యులు, గిరిజన సంఘ నాయకులు, ఇతర అధికారులు, పాల్గొన్నారు

## అక్రమంగా ఇసుకతోలకాలు చేపడితే కఠిన చర్యలు

**- వెంకటాపురం తహాశీల్దార్ లక్ష్మీరాజయ్య**




**వెంకటాపురం,ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో అనుమతులు లేకుండా వాగు లు,ఇసుక పాయలు,గోదావరి నుండి అక్రమంగా ఇసుక తోలకాలు చేసే ట్రాక్టర్ యజమానుల మీద చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని శనివారం వెంకటాపురం తహశీల్దారు లక్ష్మీరాజయ్య పత్రికా ముఖంగా తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన తెలిపిన వివరాలు ఇలా ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి అక్రమ ఇసుక తోలకాలు చేపడితే వాహనాలను సీజ్ చేసి జరిమానా విధిస్తామని హెచ్చరించారు. ఇసుక ర్యాంపులలో కూడా రెవెన్యూ,పోలీస్,టీఎస్ఎండిసి సిబ్బంది తనిఖీలు చేయడం జరుగుతుందని తెలిపారు. 4

## విద్యార్థులు జీవన నైపుణ్యాలను పెంపొందించుకోవాలి.

**- డి. ఆర్.డి.ఓ. కౌసల్యాదేవి.**



**రాయపర్తి ,ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి) :** టీఎస్ డబ్ల్యూ. ఆర్ .ఎస్ పాఠశాలలో విద్యార్థులకు స్ఫూర్తి కార్యక్రమం పై అవగాహన. రాయపర్తి మండల కేంద్రము లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో శనివారం "స్ఫూర్తి" కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వారి లక్ష్యాలను ఎలా చేదించాలి ఏ విధంగా వారు ఉన్నత చదువులు చదువుకోవాలి అనే కార్యక్రమాలపై అవగాహన కలిగించడం జరిగింది.



## రహదారుల మరమ్మతులు వేగవంతంగా పూర్తి చేయాలి: కలెక్టర్ సత్య శారద



**నర్సంపేటఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి) :** నర్సంపేట నియోజకవర్గం లోని నెక్కొండ లో హైబ్రిడ్ వార్షిక నిర్వహణ కింద రోడ్ల భవనాల శాఖ ద్వారా మరమ్మతులు, బలోపేతం అప్ గ్రేడేషన్, రీసర్ఫేసింగ్ చేస్తున్న రహదారులను అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభానికి ముందే రోడ్లపై గుంతలు నింపడం, మరమ్మతులు, నవీకరణ,అత్యవసర పునరుద్ధరణ పనులను వెంటనే చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా వరదల సమయంలో దెబ్బతిన్న నర్సంపేట నెక్కొండ రోడ్డు ను , నెక్కొండ గూడూరు రోడ్డు, కేసముద్రం నెక్కొండ రోడ్, లను పరిశీలించి రోడ్ల మరమ్మత్తులు వెంటనే చేపట్టాలన్నారు. వెంకటాపూర్ గ్రామం సమీపంలో వరదల వల్ల రాకపోకలకు అంతరాయం కలిగిన రెండు లో లెవెల్ కాజ్వే లను,రోడ్డు ఆనకట్ట పై వేసిన పైపులైను పరిశీలించి వెంటనే బిటి సర్ఫేసింగ్ చేయాలని ఆదేశించారు. అదేవిధంగా హనుమకొండ నర్సంపేట మహబూబాబాద్ నర్సంపేట రోడ్డును, పాకాల రోడ్డును కూడా మరమ్మత్తులకు ప్రతిపాదించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా రోడ్ల భవనాల శాఖ డీఈ రమాదేవి, ఏఈ గోపి తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ మహారాజ్ కలలు కన్న గోరుర్ గోర్ వట్ ఒక బహుజన రాజ్యం

**- అభి నాయక్ తేజావత్**



**మరిపెడ,ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి) :** మహబూబాబాద్ జిల్లామరిపెడ మండల బహుజన్ సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు జినక కృష్ణ మూర్తి ఆధ్వర్యం లో బహుజన నాయకుడు మహావీర్,సామాజిక తత్వవేత్త, ఆదివాసి గిరిజన లంబాడీల ఐదవ గురువు సద్గురువు సేవాలాల్ మహారాజ్ గారి 286 వ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిపారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా బహుజన సమాజ్ పార్టీ మహబూబా బాద్ జిల్లా ఇంచార్జి తేజావత్ అభి నాయక్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ గోల్కొండ కోట మీద జెండా వేగుర వేయాలి,అలాగే ఎర్ర కోట మీద జెండా వేగుర వేయాలి ఇలా గోరూర్ గోర్ వట్ ను స్థాపించాలి అని తన ఏడవ తరానికి పిలుపు ఇచిన సద్గురువు సేవాలాల్ మహారాజ్ దీని కోసం ఒక విధాన పరము అయిన ఉద్యమం చేయాలి అని జాన్ లో! చాన్ లో!! మాన్ లో!!! అని పిలుపు ఇవ్వడం జరిగింది. జాన్ లో అనగా తెలుసుకో వడం ఇది కేవలం విద్య ద్వారా మాత్రమే సాధ్యం అనగా ఎడ్యుకేట్ అవ్వమని చెప్పిన అంబేద్కర్ గారి మాటల ప్రతి రూపం అలాగే చాన్ లో అనగా ఏది మంచి ఏది చెడు ఏది సమాజానికి అవసరం ఔతుంది అని ఆలోచన చేసి మన లో మనము సంఘర్షణకు గురి అయ్యి జాతి హితం కోసం పని చేయడం అని అర్థం ఇది అంబేద్కర్ ఆజిటేట్ కు కు పోలీనది అలాగే మాన్ లో అనగా స్వీకరిం చడం ఇది అంబేద్కర్ చెప్పిన ఆర్గనైజ్ కు దగ్గర గా వ్యవస్థీకరించ బడడం అని అర్థం చేసుకోవాలి అని అంబే ద్కర్ అలాగే సద్గురువు సేవాలాల్ మహారాజ్ ఇద్దరు కలలు కన్నది బహుజన రాజ్యం కొరకు మాత్రమే అని మనం అర్థం చేసుకో వాలి జిల్లా బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా ఇంచార్జి తేజావత్ అభి నాయక్ అన్నారు. సద్గురువు సేవాలాల్ మహారాజ్ మిగతా మధ్య యుగ సాధువులు సంతువుల లాగ కుల వ్యవస్థను నిరసించడం జరిగింది అని తెలియ చేసారు,కబీర్ దాస్,చొక్కా మేళా,వీర బ్రహ్మేంద్ర స్వామి,లింగ బసవేశ్వర స్వామి లాగ సామాజిక చైతన్యం చేయడం జరిగింది అని తెలియజే శారు. అలాగే మూఢ నమ్మకాలను నిరసించాలని జాతి ప్రజలకు తెలియ చేయడం జరిగింది. అలాగే ఈ రోజు ప్రజాస్వా మ్యం పుణ్యాన సేవాలాల్ మహారాజ్ చేసిన గొప్ప సాంఘిక విప్లవం ద్వారా సంచార జీవనాన్ని గడిపిన గోర్ బంజారా లు తండా లు గా స్థిర నివాసం ఏర్పాటు చేయిం చడం జరిగింది. ఆ తండా లే ఈ రోజు మా తండా లో మా రాజ్యం పేరు మీద తండా మంచాయతీ ల రూపం లో తండా లలో రాజ్యాధికారం లంబాడీ ల కు వచ్చింది అని తెలియచే శారు,తండా లు తండా పంచాయతీ లు కణాంత వరకు అక్కడి దొరల కబంధ హస్తాల్లో బంది అయ్యాయి అని తెలియ చేసారు ఈ రోజు తండా లలో నాయకులు చెంచా లు గా మారకుండా ఉండడానికి ఒక అవకాశం ఏర్పడింది అని తెలియ చేసారు, సర్పంచ్ లు గా ఉండే నాయకులు ఎవరికి బానిసత్వం చేయకండి అని ఏవీ పార్టీ కనుసన్నలలో జరిగే ఎన్నికలు కావు అని తెలియ చేసారు. ఇప్పటికీ అయిన సద్గురువు సేవాలాల్ మహారాజ్ చెప్పిన గోరుర్ గోర్ వట్ కోసం పని చేయాలి అని అభి నాయక్ గారు పిలుపు నిస్తూ అది బహుజన్ సమాజ్ పార్టీ ద్వారా మాత్రమే సాధ్యం అని బ్రాహ్మణుల, బనియాల,ఠాగూర్ ల అలాగే ఆదిపత్య వర్గాల కనుసన్నలలో నడిచే పార్టీ ద్వారా సాధ్యం కాదు అని తెలియ చేసారు. ఈ కార్యక్రమం లో జిల్లా జనరల్ సెక్రటరీ ఎడ్ల శ్రీను,విశిష్ట అతిథి గా పాల్గొని సేవాలాల్ మహారాజ్ కలలు కన్న బహుజన రాజ్య స్థాపనలో ఆదివాసి గిరిజన లంబాడీల ప్రముఖ పాత్ర పోషించాలి అని పిలుపు ఇచ్చారు, అలాగే గౌరవ అతిథి గా డోర్నకల్ నియోజకవర్గ మహిళా కన్వీనర్ జినక సువార్త పాల్గొని బహుజన రాజ్యం లో మహిళలు స్వేచ గా ఉండే అవకాశం ఉంది అని బహెన్ కుమారి మాయావతి లాగ సమాజ హితం కోసం మహిళలు ముందుకు వచి తమ వంతు కృషి చేయాలి అని పిలుపు ఇవ్వడం జరిగింది, ఈ కార్య క్రమ లో మండల సెక్రెటరీ గూగులోత్ మోహన్,వెంకట్ తండా పంచాయతీ సలహాదారులు గుగులోత్ లింగ నాయక్, మల్సూర్, వీరన్న, ప్రవీణ్ గారు తదితరులు పాల్గొన్నారు. 1

## మరిపెడలో తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం




**మరిపెడ,ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి) :** మరిపెడ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ, విద్యార్ధిని విద్యార్థులతల్లిదండ్రుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు దోమకొండ శ్రీశైలం అధ్యక్షత వహించడం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ ఈ సంవత్సరం మన పాఠశాలలో మంచి ఫలితాలు వచ్చే విధంగా సహకరించాలని తల్లిదండ్రులను కోరనైనది. సమావేశంలో ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను గురించి చర్చించడం జరిగింది. ముఖ్యంగా వెనుకబడిన విద్యార్థులను గుర్తించామని,వారిని పాస్ అయ్యే విధంగా తమ వంతు కృషి చేయాలని, సహకరించాలని ఉపాధ్యాయులు తల్లిదండ్రులను కోరడం జరిగింది.

## రాష్ట్రస్థాయి మ్యాథమెటిక్స్ ఒలంపియాడ్ లో గీతాంజలి స్కూల్ విద్యార్థుల ప్రతిభ




**నర్సంపేట,ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి) :** శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి మ్యాథమెటిక్స్ ఒలంపియాడ్ లో గీతాంజలి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి అవార్డులు కైవసం చేసుకున్నారని పాఠశాల ప్రిన్సిపల్ గూడూరు ప్రవీణ్ కుమార్ తెలిపారు. పాఠశాల విద్యార్థులు జి. శుభయశ్రీ రాష్ట్రస్థాయిలో నాల్గవ బహుమతి, జి. సహస్ర రాష్ట్ర స్థాయిలో అయిదవ బహుమతి, అజేంద్ర వర్మ జిల్లాస్థాయిలో రెండవ బహుమతి, ఎం. దక్షిత జిల్లా స్థాయిలో రెండవ బహుమతి, ఎస్.కె ఇమ్రాన్ జిల్లా స్థాయిలో రెండవ బహుమతి, జి. సాయి అద్విక్ ధయ్, ఎస్కే.హర్షిన్, వి. సాయి ప్రణీత, కే. స్వేచ్ఛ, బి. ధనుష్, వి. సాత్విక, ఈ .రాజవర్ధన్, మరియు కే. పూజిత లకు జిల్లా స్థాయిలో కన్సిలేషన్ బహుమతులు అందజేశారని తెలిపారు. ఈరోజు హనుమకొండ లోని కాకతీయ యూనివర్సిటీ ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ శ్రీ కె. ప్రతాపరెడ్డి, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ పింగిలి ప్రశాంత్ రెడ్డి చేతుల మీదుగా బహుమతి ప్రధానోత్సవం జరిగిందని తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను గీతాంజలి విద్యాసంస్థల చైర్మన్ శ్రీ వేములపల్లి సుబ్బారావు, ప్రిన్సిపల్ ప్రవీణ్ కుమార్, ఇంచార్జ్ రాధా, మ్యాథమెటిక్స్ ఉపాధ్యాయులు పవన్,కృష్ణ, లత,జ్యోతి, హరిప్రా, సమత, ఉపాధ్యాయ బృందం అభినందించారు. 16

## అక్రమ ఇసుక రవాణా పై పోలీసుల నిఘా

**- వెంకటాపురం ఎస్సై కే తిరుపతిరావు**



**వెంకటాపురం,ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని చొక్కల, ఆలూబక,సురవీడు ఇసుక క్వారీలలో శనివారం వెంకటాపురం ఎస్సై కొప్పుల తిరుపతిరావు ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. అక్రమ డంపింగ్,జీరో వెహికల్స్,ఓవర్ లోడింగ్ కు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా వీరభద్రారం గ్రామం సమీపంలో ఇసుక లారీలను ఆపి తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో సివిల్ పోలీసులు,సిఆర్పిఎఫ్ జవాన్లు పాల్గొనడం జరిగింది.



# గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాలి

## నెహ్రూ యువకేంద్రం ఆధ్వర్యంలో జిల్లాస్థాయి క్రీడలు ప్రారంభం



**తొర్రూరు ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి):** గ్రామీణ ప్రాంత క్రీడలను ప్రోత్సహించాలని సిడబ్ల్యుసి చైర్ పర్సన్ డాక్టర్ నాగవాణి అన్నారు. నెహ్రూ యువ కేంద్రం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రీడా పోటీలను శనివారం మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో ప్రారంభించారు. ఈ పోటీలో వివిధ గ్రామాల నుంచి అధిక సంఖ్యలో క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడాకారులు ఆటలలో నే కాకుండా అన్ని విభాగాల్లో మంచి నైపుణ్యాన్ని మెరుగుపరుచుకోవాలని అన్నారు. క్రీడాకారులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ క్రీడలు నిర్వహించడం ఆనందకరమైన విషయమని, క్రీడాకారుల భవిష్యత్తుకు ఎంతగానో ఉపయోగపడతాయని, ఈ క్రీడలను ప్రతి సంవత్సరం నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం జెల్ల లక్ష్మీనారాయణ, పీడీలు ప్రవీణ్ రెడ్డి, నర్మదా మల్లయ్య ,సునీత , జలకం శివకుమార్, నవ యుగ విజన్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు బానోతు వీరన్న నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు గా ఏకగ్రీవం

## రాఘవరెడ్డిపేట బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులుగా గొల్లపల్లి రఘుపతి గౌడ్ ఏకగ్రీవం

**టేకుమట్ల ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి):** భూపాలపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గండ్ర జ్యోతి,మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకటరమణ రెడ్డి ఆదేశాలతో టేకుమట్ల మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సట్ల రవి గౌడ్ ఆధ్వర్యంలో రాఘవ రెడ్డిపేట గ్రామ శాఖ నూతనకమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామశాఖ అధ్యక్షులు గొల్లపల్లి రఘుపతి గౌడ్,ఉపాధ్యక్షులు ఫణి రాజేశం,ప్రధాన కార్యదర్శి చింతలపల్లి తిరుపతి,సహాయ కార్యదర్శి బొద్దిరెడ్డి కొండల్ రెడ్డి, కోశాధికారి కొత్తూరి మనోహర్,ముఖ్య సలహాదారు చదువు మహేందర్ రెడ్డి,గౌరవ అధ్యక్షులు పసరుగొండ లక్ష్మణ్,ఓసి సెల్ అధ్యక్షులు తుమ్మేటి రాజు,బీసీ సెల్ అధ్యక్షులు గొల్లపల్లి సురేష్,ఎస్సి సెల్ అధ్యక్షులు జిడి వంశీ, కార్యవర్గ సభ్యులు గొల్లపల్లి జగదీష్, చిలుక వినోద్, వీణవంక యాదగిరి, గుమ్మడి రాజు, ముసాపురి వెంకటేష్, మాటూరు రవీందర్, గోల్కొండ విజేందర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులు గొల్లపల్లి రఘుపతి గౌడ్ మాట్లాడుతూ



రానున్న స్థానిక ఎన్నికల్లో గ్రామ సర్పంచిగా ఎంపీటీసీగా గెలుపొందటానికి నా సాయి శక్తుల కృషి చేస్తానని టిఆర్ఎస్ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడతానని అలాగే నా ఎన్నికకు సహకరించిన సట్ల రవి గౌడ్ కు,గ్రామ బిఆర్ఎస్ కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఆకునూరి తిరుపతి,మాజీ ఎంపీటీసీలు ఆది రఘు,పింగిలి వెంకటేశ్వర్ రెడ్డి, పోతనవేన ఐలయ్య, బందెల నరేష్ మాజీ సర్పంచులు ఉద్దమారి మహేష్ యాదవ్, బిల్లగంటి ఉమేందర్ రావు,పొన్నం చంద్రయ్య ,గువ్వడి లక్ష్మణ్,గువ్వాడి శివ, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు

**-పేరూరు ఎస్ఐ గుర్రం కృష్ణప్రసాద్**



**వాజేడు,ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి):** ఇసుక అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తప్పవని పేరూరు ఎస్ఐ గుర్రం కృష్ణ ప్రసాద్ అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వాజేడు మండలంలోని పేరూరు పోలీస్ స్టేషన్ పరిధిలో గల రాంపూర్, భీమారం ఇసుక క్వారీలను రెవిన్యూ డిపార్ట్మెంట్ వారితో కలసి శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్ఐ కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ఇసుక క్వారీ యాజమాన్యానికి, ఇసుక రవాణా దారులకు సరైన డీడీలు లేకుండా, ఒక లారీ బదులు మరొక లారీలో ఇసుక తరలించిన, సూచించిన మేరకు కాకుండా ఇసుక అధిక లోడుతో తీసుకువెళ్లిన, క్వారీ నిర్వహించు యాజ మాన్యం ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించిన, జేసిబి లోడింగ్ చార్జీలు వసూలు చేసిన, ఇంకేమైనా అక్రమాలకు పాల్పడినట్లయితే వారిపై చట్టరీత్యా తగు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలీస్ సిబ్బంది, రెవెన్యూ శాఖ వీఆర్ఏలు ఉదయ, తిరుపతమ్మ, ఉన్నారు.

# అన్నప్రాసన వేడుకకు హాజరైన కాంగ్రెస్ నాయకులు



**వెంకటాపురం,ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఉప్పెడు వీరాపురం గ్రామపంచాయతీ పరిధిలోని గ్రామంలో శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండగొర్ల విజయ్ కుమార్తె అన్నప్రాసన వేడుకకు కాంగ్రెస్ నాయకులు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ చిడెం మోహన్ రావు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్,బి-బ్లాక్ అధ్యక్షులు చిడెం సాంబశివరావు ,మాజీ ఎంపీటీసీ గార్లపాటి రవి,నాయకులు శ్రీరాముల రమేష్,జల్లిగంపల కళాధర్ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**రాయపర్తి,ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి) :** పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం రాయపర్తి మండ లం, ఊకల్ గ్రామానికి చెందిన,కాంగ్రెస్ పార్టీ నాయకులు లెక్కల మాధవ రెడ్డి గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మరణించగా శనివారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి,వారి కుమారులైన లెక్కల నవీన్ రెడ్డి లెక్కల సతీష్ రెడ్డి ని,పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన



మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి మాజి టీపీటీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు వల్లపు కుమార్, గ్రామ పార్టీ అధ్యక్షులు బూడిద రవి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు చిర్రా మల్లయ్య, మండల నాయకులు:- పాల శీను, రావుల వెంకట రెడ్డి,చెవు కాశీనాదం, బండపెల్లి బిక్షపతి, ముడిక యాకయ్య, లంకెల ప్రవీణ్ రెడ్డి, మెరుగు సంతోష్ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కబ్జాకు గురైన దారి



**వెంకటాపురం,ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఉప్పెడు వీరాపురం గ్రామపంచాయతీ పరిధిలోని వెంగళరావు పేట గ్రామంలో మాదాల రాంబాబు(40)అనే వ్యక్తి శనివారం అనారోగ్యంతో చనిపోవడం జరిగింది. గత 30 ఏళ్ల నుండి చనిపోయిన దళితుల శవాలను గ్రామం నుండి ఇసుకపాయకు మోసుకు వెళ్లే దారిని ఇరువైపులా ఉన్న వ్యక్తులు కబ్జా చేశారని అన్నారు. గతంలో ఈ దారి చానా వెడల్పుగా ఉండేదని కబ్జా చేసి మిర్చి తోటలు వేస్తున్నారని తెలిపారు. ఇసుకపాయ దాటి అవతల ఒడ్డున ఉన్న గడ్డకు ఆ దారి వెంటే రైతులు,కూలీలు,వ్యవసాయ పనులకు వెళ్లాలి. కానీ ఇప్పుడు ఆ దారిని పూర్తిగా మూసేసి ఎవరిని ఆ వైపు నుండి వెళ్లకుండా అడ్డుకుంటున్నారని అన్నారు. ఆదారి వెంట నడిస్తే చంపుతామని బెదిరిస్తున్నారని తెలిపారు. ఈ విషయంపై పోలీసులు,రెవెన్యూ అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరారు. 15

# నర్సంపేటలో సీజీఆర్ఎఫ్ ఆధ్వర్యంలో రైతులతో సమావేశం



**నర్సంపేట,ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి) :** నర్సంపేటలో సీజి ఆర్ ఎఫ్ ఆధ్వర్యంలో విద్యుత్ వినియోగదరుల సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన సమావేశంలో భారతీయ కిసాన్ సంఘ్ ద్వారా దుగ్గొండి మండలానికి చెందిన గుడిమహేశ్వరం, మహ్మదాపురం, దుగ్గొండి గ్రామాల రైతుల ట్రాన్స్ఫార్మర్ సమస్యలు,ఏజిఎల్ కనెక్షన్ల సమస్యలు, లూజు వైర్ల సమస్యలు విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. కార్యక్రమంలో రైతులు కూరతోట వెంకటయ్య, పోగుల శ్రీశైలం మరియు భారతీయ కిసాన్ సంఘ్ తంపున రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోలబోయిన మురలీధర్, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు గుంపుల మల్లయ్య ,జిల్లా కార్యదర్శి బొల్లం శరత్ కుమార్ పాల్గొన్నారు. 23

# అడవుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత



**వాజేడు, ఫిబ్రవరి 15, ప్రజాజ్యోతి:** అడవుల సంరక్షణపై అవగాహన కొరకు వాజేడు మండలంలోని చెరుకూరు బీట్ పరిధిలోగల ముల్కనపల్లి గ్రామస్తులకు, పూసూరు బీట్ పరిధిలోని మండపాక గ్రామస్తులకు అటవీశాఖ సిబ్బంది శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అటవీ శాఖ సిబ్బంది మాట్లాడుతూ అడవుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, మన ప్రాంతంలోని అటవీలో జంతువులు ఎక్కువగా ఉన్నందున అటవీ ప్రాంతాల్లో పొరపాటున కూడా మంటలు పెట్టవద్దని, ఒకవేల అటవీ ప్రాంతంలో మంటలు చెలరేగినట్లయితే తక్షణమే అటవిశాఖ సిబ్బందికి సమాచారం అందించాలని, చీపుర్ల సేకరణ చేసేవాళ్లు జాగ్రత్తలు పాటించాలని, అడవులలో జీవరాశులు వాటి ఆవాసాలు కోల్పోతున్నాయని, అటవీ ప్రాంతాల్లో ఉండే జంతువులకు హాని కలిగించవద్దని, ఔషధ మొక్కలు అంతరించిపో తున్నాయని, అడవుల సంరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని అన్నారు. అటవీ శాఖ సెక్షన్ ఆఫీసర్ నారాయణ, బీట్ ఆఫీసర్ లు చరణ్, పద్మ, అటవీ శాఖ బేస్ క్యాంప్ సిబ్బంది, జనార్ధన్ రాంబాబు, అటవీ శాఖ సిబ్బంది, గ్రామస్తులు, పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ సన్నాహక సమావేశం



**మంగపేట, ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి):**
మంగపేట మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ సన్నాహక సమావేశం బీజేపీ మండల అధ్యక్షులు రావుల జానకిరావు అధ్యక్షత శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు బలరాం , జిల్లా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రభారీ పాపన్న పాల్గొన్నారు. పాపన్న మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్లు ప్రతీ ఒక్కరిని ప్రత్యక్షంగా కలిసి బీజేపీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సరోత్తమ్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతోటి గెలిపించాలని ఉపాధ్యాయులను కోరాలని సూచించారు. ఉపధ్యాయుల సమస్యలను ప్రశ్నించే బీజేపీకే మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని, ఆ ఆలోచనతోనే ఉపాధ్యాయులు ఉన్నారని తప్పకుండా ప్రతీ ఒక్కరిని కలిసి విన్నవించాలని అన్నారు. తర్వాత మండల పరిధిలోని కమలాపురంలోని ఆదర్శ హై స్కూల్ లో టీచర్ ఓటర్లను కలిసి బీజేపీ అభ్యర్థికి ఓటు వేయాలని ప్రచారం చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జినుకుల కృష్ణాకర్ రావు,ఏనుగు రవీందర్ రెడ్డి,కొత్త సుధాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి లింగంపల్లి శ్రీనివాస్ రావు,నియోజక వర్గ కన్వీనర్ జాడి వెంకట్, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు లోడే శ్రీనివాస్ గౌడు, జిల్లా మైనార్టీ మోర్చా అధ్యక్షులు ఎండీ యాకుబ్ పాషా,సీనియర్ నాయకులు రామిడి సురేష్, జిల్లా కౌన్సిల్ సభ్యులు చల్లా రాంకీ, ప్రధాన కార్యదర్శి బొల్లికొండ సాంబయ్య,నిదుదవోలు శ్రీను,కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు మూతి రవి, మండల నాయకులు రమటెంకి సమ్మయ్య, సావిత్రి, కర్రీ శ్రీను, వెంకట రెడ్డి,తదితరులు పాల్గొన్నారు. 32

## భాజాపా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సారోత్తం రెడ్డి గెలుపు కు ప్రచారం



**పాలకుర్తి , ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి):**
ఉమ్మడి నల్లగొండ, వరంగల్,ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సరోత్తం రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగ రామ్మోహన్ రెడ్డి ,జిల్లా ప్రధాన కార్యదర్శి శోభనబోయిన శివరాజ్ యాదవ్ శనివారం మండలం కేంద్రంలోని సుధా, ,ప్రగతి, సిద్ధార్థ విద్యాలయంలో మండల అధ్యక్షుడు మారం రవికుమార్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పులి సర్వోత్తమ్ రెడ్డి 317 జీవో, ఉపాధ్యా యుల జీతభత్యాలపై, ప్రైవేట్ విద్యా రంగంలో బడ్జెట్ స్కూళ్ల కు ఉద్యమించారని, ప్రైవేటు పాఠశాల ఉపాధ్యాయుల పరిస్థితి మరీ అధ్వానంగా ఉందని వారిలో ఆర్థిక అభివృద్ధి పెంపొందించాలంటే ప్రభుత్వంతో పోరాటం చేయగల ఏకైక వ్యక్తి సరొత్తం రెడ్డి ని అన్నారు ఈ నెల 27న జరగబోయే ఉమ్మడి వరంగల్ నల్గొండ ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సరోత్తం రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. జిల్లా ఉపాధ్యక్షులు దొంగరి మహేందర్, జిల్లా నాయకులు దుంపల సంపత్, మండల ప్రధాన కార్యదర్శి వేల్పుల దేవరాజు ,పెనుగొండ సోమేశ్వర్, జిల్లా కౌన్సిల్ సభ్యులు నరసింహ చారి, పట్టణ అధ్యక్షులు పబ్బా సంతోష్, మండల ఉపాధ్యక్షులు ఈర్ల రాజు ,గిరిజన మోర్చ మండల అధ్యక్షులు రవికుమార్, గిరిజన మోర్చా జిల్లా నాయకులు నూనావత్ శంకర్,యువ మూర్చ నాయకులు అమరేందర్,నవీన్ రెడ్డి, భాస్కర్, ఉపాధ్యాయులు మరోజుభాస్కర్,శ్రీనివాస్,సతీష్,దామోదర్,రజిత , పాల్గొన్నారు. 41

## బతుకమ్మ విగ్రహ ఏర్పాటు నిధులపై విచారణ జరపాలి





కమలాపురం లో ఏర్పాటు చేసిన బతుకమ్మ విగ్రహం పేరు మీద ఖర్చు చేసిన నిధులపై విచారణ జరపాలని కోరుతున్నాం. అలాగే ఒక విగ్రహానికి నాలుగు నుండి ఐదు లక్షల రూపాయలు ఖర్చు కావటం పై గ్రామంలో చర్చించుకొంటున్నారు. దాతలద్వారా కూడా కొంత నిధులు వచ్చాయి అని తెలుస్తుంది. కేవలం ఒక విగ్రహం కోసం లక్షల్లో నిధులు ఖర్చు పెట్టె బదులు గ్రామ అభివృద్ధికి నిధులు ఖర్చు చేస్తే బాగుటుంది. కాని వ్యక్తుల స్వలాభం కోసం నిధులు దుబారా చేయటం ఏమిటి? దీనిపై సంబంధిత అధికారులు విచారణ చేసి అట్టి తీర్మానం నిలుపుదల చేయాలని కోరుతున్నాను.

# బంజారుల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్

**సేవాలాల్ స్ఫూర్తితో ఆదర్శంగా గిరిజనులు ముందుకెళ్లాలి**
**ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి**





**పాలకుర్తి ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి):**
బంజరుల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ స్ఫూర్తితో గిరిజనులు అన్ని రంగాలలో ముందుండాలని, సేవలాల్ మహారాజ్ 286 వ జయంతిని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో బోగ్ బండారో పూజ కార్యక్రమాలకు ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి శనివారం పాల్గొని జయంతి ఉత్సవాలను మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తా నుండి గిరిజన సంప్రదాయ వేషధారణ గిరిజన ఆడపడుచు లతో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి హనుమన్ల ఝాన్సీ రెడ్డి ర్యాలీ ఆటపాటలతో సేవాలాల్ మహారాజ్ గుడి లో పూజలు నిర్వహించి జయంతిని ఘనంగా నిర్వహించారు. అనంతరం సేవాలాల్ మహారాజు బంజారా సమాజ సంస్కృతికి, అభ్యున్నతికి అనేక సేవలందించారని బంజారా సమాజ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని తెలిపారు. గిరిజనులు సంస్కృతి ని కొనసాగిస్తున్నారని, మాటపై నిలబడే సంప్రదాయం ఉందని తెలిపారు. నియోజకవర్గం ను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో అభివృద్ధి చేస్తానని తెలిపారు. వివిధ గ్రామాల గిరిజనలు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, జలగం కుమార్, నల్ల మాస రమేష్, బైరు భార్గవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏవివి పాఠశాల(ఇ.మీ) వార్షికోత్సవ వేడుకలు



**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి):**
వరంగల్ నగరం ఎస్ వి ఎన్ రోడ్ లోని ఏవివి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారంఅత్యంత ఆనందోత్సాహాల మధ్య పాఠశాల వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ డా. భుజేందర్ రెడ్డి తమ స్వాగతోపన్యాసంలో ఈనాటి ప్రత్యేకత ఈ పాఠశాలలోనే చదివి ఉన్నత స్థానంలో నిలిచిన ప్రముఖ వ్యక్తులనే విశిష్ట అతిథులుగా విచ్చేయడం ఈనాటి ప్రత్యేకత అని తెలిపారు. కుమారి అనూష పాఠశాల నివేదికను సభకు సవివరంగా తెలియపరిచారు. అనంతరం ఈ పాఠశాలకు తమ దాతృత్వాన్ని అందచేసిన, అందచేస్తున్న దాతలందరికీ కూడా పాఠశాల పాలకవర్గం, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థుల పక్షాన అందరికీ పేరుపేరునా ఎన్. నవీన్ ధన్యవాదములు తెలియపరిచారు. ఏవివి పాఠశాల పూర్వ ప్రధానోపాధ్యాయులు ప్రస్తుత అకడమిక్ కో ఆర్డినేటర్ వాసుదేవులు మాట్లాడుతూ తాను పదవీ విరమణ పొందినా యాజమాన్యం కోరిన మేరకు పాఠశాలకు ఎలాంటి సేవ చేయటానికైనా తాను సిద్ధమేనని తెలిపారు. ఈ సభకు విశిష్ట అతిథులుగావ్యవహరించిన పాఠశాల కార్యదర్శి మరియు కరస్పాండెంట్ డా. చందా విజయకుమార్ మాట్లాడుతూ తమ తండ్రి కీ. శే. ఆచార్య చందా కాంతయ్య శ్రేష్ఠి సమాజానికి విలువలతో కూడిన ఉచిత విద్యనందించాలనే సంకల్పాన్ని ఎన్నో ఒడిదుడుకులు ఎదురైనా వారి సంకల్ప బలంతో ఈ పాఠశాలను అత్యున్నత విద్యాప్రవమాణాలతో నడుపుచున్నామని తెలిపారు. ఇంకా విశిష్ట అతిథులుగా విచ్చేసిన ఏవివి పాలకవర్గ సభ్యులు, ఏవివి పూర్వ విద్యార్థుల సంఘం మరియు వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు బొమ్మినేని రవీందర్ రెడ్డి, మరొక విశిష్ట అతిథిగా విచ్చేసిన పాఠశాల పూర్వ విద్యార్థి శివారపు సురేష్ బాబు, సబ్ రిజిస్ట్రార్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ డిపార్ట్మెంట్, కరీంనగర్, మరొక విశిష్ట అతిథిగా విచ్చేసిన పాఠశాల పూర్వ విద్యార్థి కంచి వేణు, మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్, హుజురాబాద్, ఇంకొక విశిష్ట అతిథిగా విచ్చేసిన ప్రముఖ బిల్డర్ శ్రీ మాదంశెట్టి హరిబాబు లు మాట్లాడుతూ ఈ పాఠశాలలోనే చదివి నేటి ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా విచ్చేయడం మా పూర్వ జన్మ సుకృతమని తెలుపుతూ విద్యార్థులందరూ ఈ పాఠశాలలో అందించే ఉన్నత శ్రేణి ఉచిత విద్యను వినియోగించుకొని మాలాగా ఉన్నత స్థానాలను అలంకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ.వి.వి. సంఘ శాశ్వత సభ్యులు చందా శ్రీకాంత్, ఏ.వి.వి. సంఘ సభ్యులు మదన్ మోహన్ రావు, మరొక సభ్యులు జి.మురళీ మోహన్, కళాశాల అధ్యాపక బృందం గందె శ్రీనివాస్, సంకతాల సంజీవ, బరుపాటి గోపి, కొడిమ్యాల శ్రీనివాసరావు, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం ఎ. సంధ్యారాణి, ఎన్. నవీన్, డా.వై. విజయలక్ష్మీ, జి. భాగ్యలక్ష్మి వి. రమాదేవి, జి. వీరేశలింగం, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశానికి డా.వై. విజయలక్ష్మీ అతిథులను వేదికపైకి ఆహ్వానించగా, రమాదేవి వందన సమర్పణ చేసారు.

## ఘనంగా బొమ్మగాని ధర్మభిక్షం గౌడ్ జయంతి వేడుకలు



**కొడకండ్ల /జనగామ, ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి):**
తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, మాజీ పార్లమెంటు సభ్యుడు బొమ్మగాని ధర్మ బిక్షం గౌడ్ జయంతి సందర్భంగా శనివారం మండలంలోని రామవరం గ్రామం లోని తాటి వనంలో బొమ్మగాని ధర్మబిక్షం గౌడ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొడకండ్ల మార్కెట్ డైరెక్టర్ గిరగాని క్రాంతికుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ గౌడ కులస్తుల హక్కుల కోసం గీత కార్మికుల సంఘాలను ఏర్పాటు చేసి కార్మికుల సంక్షేమం కోసం అనునిత్యం పాటుపడ్డారని తెలిపారు. కొడకండ్ల మండలం మార్కెట్ డైరెక్టర్ బానోత్ యాకూబ్, ఎన్ఎస్ యుఐ పాలకుర్తి నియోజకవర్గం అధ్యక్షుడు దేశగాని హరగోపాల్ గౌడ్, లంబాడా హక్కుల సమితి కొడకండ్ల మండల అధ్యక్షుడు భూక్య వీర్య నాయక్, గౌడ కల్లుగీత నాయకులు, కల్లుగీత కార్మికులు, బొమ్మగాని సోమన్న, గిరగాని శివమూర్తి, బాల్నే కొమురయ్య, గిరగాని యాకయ్య, గిరగాని చంద్రమౌళి, బొమ్మగాని జనార్ధన్ గిరిజన నాయకులు ధరావత్ రవి తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## భాజప సీనియర్ నాయకుడు సాంబయ్య మృతి



**హసన్ పర్తి, ఫిబ్రవరి-15(ప్రజాజ్యోతి):**
భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు పాపిశెట్టి సాంబయ్య పరమపదించగా వారి పార్థివ దేహానికి పూల మాలవేసి నివాళులర్పించిన బిజెపి తెలంగాణ రాష్ట్ర క్రమశిక్షణ సంఘం చైర్మన్ మాజీ శాసనసభ్యులు మారినేని ధర్మారావు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మారుపెల్లి రామచంద్రా రెడ్డి,రైల్వే బోర్డ్ మెంబర్ తాళ్ల శ్యామ్,హసన్పర్తి మండల అధ్యక్షులు మారం తిరుపతి,పాపిశెట్టి శ్రీధర్, కొప్పుల కుమారస్వామి, పాపిశెట్టి వెంకటేశం, డివిజన్ ప్రధాన కార్యదర్శి మాటెడ సుమన్, గంట సత్యం, తాళ్ల రమేష్ పాల్గొన్నారు.

## వేసవికాలంలో తాగునీటి సమస్యలు రాకుండా చూడాలని అధికారులకు ఆదేశాలు

**- ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి**



**పాలకుర్తి ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి):** నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు రాబోయే వేసవి కాలంలో తాగునీటి సమస్యలు ఎదురుకాకుండా చూడాలని ముందస్తు చర్యలు తీసుకో వాలని శనివారం మిషన్ భగీరథ అధికారులకు ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా, ఎమ్మెల్యే మిషన్ భగీరథ అధికారులు గ్రామాల వారీగా తాగునీటి సరఫరా పరిస్థితులను సమీక్షించి, అవసరమైన చోట్ల మరమ్మత్తులు, నిర్వహణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. నీటి నిల్వలను పర్యవేక్షించి, అవసరమైనప్పుడు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఎమ్మెల్యే అశ్శశ్విని రెడ్డి ఆదేశాలకు మిషన్ భగీరథ అధికారులు స్పందించి తాగునీటి సరఫరా వ్యవస్థను సక్రమంగా నిర్వహించేందుకు తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వేసవి కాలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, నిరంతర నీటి సరఫరా అందించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు.

## ఆత్మకూర్ పిహెచ్సి లో టాస్క్‌ఫోర్స్ తనిఖీలు..



**ఆత్మకూరు, ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి):** ఆత్మకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య ఆరోగ్యశాఖ టాస్క్ ఫోర్సు సిబ్బంది తనిఖీలు చేశారు. శనివారం రాష్ట్ర పారామెడికల్ బోర్డు సెక్రెటరీ వైద్య ఆరోగ్యశాఖ జాయింట్ డైరెక్టర్ ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. పిహెస్సీలో అందుబాటులో ఉన్న మందుల నిలువలను ఔషధాల్లో ఎప్పటికప్పుడు రికార్డు చేయించాలని వైద్యాధికారి శశి కుమార్ ని ఆయుష ఫార్మసిస్టు హరిదాసును ఆదేశించారు. ఎప్పటికప్పుడు అవసరమైన మందులను జిల్లా కేంద్రంలోని సెంట్రల్ డ్రగ్ స్టోర్స్ నుండి తెప్పించుకోవాలని రికార్డులు సరిగా నిర్వహించాలని రోగులకు ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని ఇకపైన తరచూ తనిఖీలు నిర్వహిస్తామని అన్నారు. ఆసుపత్రి పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచాలని వారు ఆదేశించారు. వార్షిక ఇండెంట్లు సిబ్బంది సమన్వయంతో పారదర్శకంగా పెట్టాలని సూచించారు. ఈ తనిఖీల్లో మహేశ్వరం, వైద్య కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ సయ్యద్ అహ్మద్, జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి ధర్మేంద్ర, జిల్లా సెంట్రల్ మెడిసిన్ స్టోర్ ఇన్చార్జి ఫార్మాసిస్టు ఉప్పు భాస్కరరావు, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే గండ్ర



**టేకుమట్ల ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి):** మండలంలోని కుం దనపల్లి గ్రామానికి చెం దిన పోల్సాని వసంత సంపత్ రావు దంప తుల కుమార్తె అర్చన సంతోష్ రావు వివాహ వేడుకలు జమ్మికుంట స్వాతి గార్డెన్లో జరగగా అలాగే దుబ్యాల గ్రామంలో నాగుల వసంత్ సంపత్ చారి కుమారుడు వేణుచారి దీపిక వివాహ వేడుకలు నాగంపేట ఫంక్షన్ లో జరగగా నూతన వదూవరులను ఆశీరధించి చిరు కానుక అందించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్, ఇల్లంతకుంట మండల అధ్యక్షుడు ఇంగలే రామారావు .మాజీ ఎంపిటిసి లా ఫోరం మండల అధ్యక్షుడు సంగీ రవి పాల్గొన్నారు.

## యువతతోనే భారతదేశానికి బంగారు భవిష్యత్తు

**- రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జెక్కిడి శివ చరణ్ రెడ్డి**



**ఆత్మకూర్, ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి):** యువతతోటే భారతదేశానికి, కాంగ్రెస్ పార్టీకి బంగారు భవిష్యత్తు ఉంటుందని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ గాంధీ భవన్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో జరిగిన ప్రమాణ స్వీకరానికి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు కే కేర్ దిలీప్ సూచనలతో పరకాల నుండి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్ ఆధ్వర్యంలో యువత భారీగా తరలి వెళ్లారు. ప్రమాణస్వీకారం రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డికి పరకాల నియోజకవర్గ యూత్ యూత్ నాయకులు ఘనంగా సన్మానించారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షుడు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేరేలా చూడాలని విలువనిచ్చారం. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. నిరుపేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడంలో యువత కీలక పాత్ర పోషించాలన్నారు. అప్పుడే పార్టీ మరింత బలోపేతం అవుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్ తో జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్యామ్, జిల్లా ఉపాధ్యక్షురాలు బొచ్చు కోమల, అసెంబ్లీ ఉపాధ్యక్షులు అచ్చ వర్శ, మచ్చ రాజేష్, ప్రధాన కార్యదర్శిలు అల్లం శ్రీరామ్, దామేర రాజు, మండలాల అధ్యక్షులు ఆత్మకూర్ తనుగుల సందీప్, పరకాల దొమ్మటి కృష్ణ కాంత్ , సంగెం గుగులోతు రమేష్ నాయక్, నడికుడ అప్పం కుమారస్వామి, దామెర నల్ల సుధాకర్, గీసుగొండ ఉపాధ్యక్షులు నరేష్, సిలువేరు రాఘవ, ప్రధాన కార్యదర్శులు పిట్టల రాజ్ కుమార్, ఉపాధ్యక్షులు కొక్కెరకొండ కిరణ్, కందికొండ సన్నీ, వినయ్, సిలువేరు వెంకటేష్, పరకాల యూత్ నాయకులు మంద వెంకటేష్, జెమిని సదానందం, అనిల్, నాగరాజు, రాజు, రాజు, ప్రదీప్, చరణ్, విద్యాసాగర్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు. 45

## సహకార సంఘాల పదవీకాలం పొడగింపుపై హర్షం



**గణపురం ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి):** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పిఏసిఎస్)పాలకవర్గాల పదవీకాలాన్ని రాష్ట్ర ప్రభుత్వం పొడగించడంతో గణపురం, చెల్పూరు పిఏసిఎస్ చైర్మన్ లు గండ్ర సత్యనారాయణ రెడ్డి,కన్నబోయిన కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం బాణసంచా పెల్చి ,స్వీట్స్ పంచి సంబరాలు నిర్వహించి హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం రాత్రి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది .పిఏసిఎస్ లకు 2020 ఫిబ్రవరిలో ఎన్నికలు నిర్వహించారు. ఐదేళ్లు పూర్తి కావడంతో ఈనెల 14న వాటి పదవీకాలం పూర్తయింది. ప్రస్తుతం ఎన్నికలు నిర్వహించే పరిస్థితి లేకపోవడంతో ప్రభుత్వం పాలకవర్గాల పదవి కాలాన్ని ఆరు నెలలపాటు పొడగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గ్రామశాఖల అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దళిత యువకుడిపై దాడి చేసిన వారిపై కఠినచర్యలు తీసుకోవాలి

**- తెలంగాణ ప్రజాసేన వ్యవస్థాపకుడు బొమ్మకంటి రమేష్ వర్మ**



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):** దళిత యువకుడిపై దాడి చేసిన వారిపై చట్టపరంగా కఠినచర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రజా సేన వ్యవస్థాపకుడు బొమ్మకంటి రమేష్ వర్మ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శివ గంగ జిల్లాలోని మేలపీడవూరు గ్రామానికి చెందిన 21 ఏళ్ళ దళితుడైన విద్యార్థి బుల్లెట్ బండినడిపినందుకు కుల హిందువులు అతనిపై దాడి చేశారని తెలంగాణ ప్రజా సేన వ్యవస్థాపకుడు బొమ్మకంటి రమేష్ వర్మ తెలిపారు. దళితయువకుడు అర్.అయ్యాస్వామి యొక్క రెండు చేతులపై కత్తితో దాడి చేశారని పేర్కొన్నారు. ప్రస్తుతం అతను 45 కి.మీ దూరంలో ఉన్న మధురై లోని ప్రభుత్వ రారాజి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. పోలీసుల వివరాల ప్రకారం గత బుధవారం సాయంత్రం అయ్యస్వామి తన మోటార్ సైకిల్ పై ఇంటికి తిరిగి వస్తుండగా అదే గ్రామానికి చెందిన ముగ్గురు కుల హిందువులు ఆర్ వినోద్ కుమార్ (21) ఎ.అతి శర్వాన్ (22)ఎం.వల్లరసు (21)ఎదురువడ్డారు. తర్వాత వారు అతనిపై పదునైన ఆయుధంతో దాడి చేశారు. ఇటువంటి సంఘటనలు ఇంకెన్ని చూడాలని,ఇంత దుర్మార్గానికి పాల్పడుతున్న దుండగలను కఠినంగా శిక్షించాలని తెలంగాణ ప్రజాసేన వ్యవస్థాపకుడు బొమ్మకంటి రమేష్ వర్మ అన్నారు. ఇంత దారుణమా మనుషుల మీద ఇంత కులపిచ్చా..? అని ప్రశ్నించారు. కులపిచ్చి నా కొడుకులకు కఠినంగా శిక్షించాలని తెలంగాణ ప్రజాసేన వ్యవస్థాపకుడు బొమ్మకంటి రమేష్ వర్మ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా అధ్యక్షుడు రొంటాల జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## శుభాకార్యాలల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గండ్ర...



**టేకుమట్ల ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి):** టేకుమట్లమండలంలోని దుబ్యాల గ్రామ వాస్తవ్యులు మాజీ సర్పంచ్ నాగుల వసంత - సంపత్ చారి వారి కుమారుడు వేణు చారి వెడ్స్ దీపిక నూతనవధూవరులను ఆశీర్వదించిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి. వారివెంట టేకుమట్ల మండల మాజీ ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సట్ల రవిగౌడ్ ,మండల ప్రధానకార్యదర్శి ఆకునూరి తిరుపతి, మాజీ సర్పంచ్ లు ఉద్ధమారి మహేష్, బిల్లగంటి ఉమేందర్రావు పాల్గొన్నారు.

## ఉత్తరాషాడ నక్షత్రంలో పడిపూజ మహోత్సవం

**నర్సంపేట ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి):** నర్సంపేట పట్టణం యందు ఈరోజు 15 ఫిబ్రవరి 2025 శనివారం ఉదయం శ్రీ శ్రీ ధర్మసస్య అయ్యప్ప దేవాలయ ప్రాంగణం యందు ఆలయ సేవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా ఆదేశాల మేరకు ఆలయ అధ్యక్షులు సైఫా సురేష్ ఆధ్వర్యంలో ఉత్తరాషాడ నక్షత్ర శుభ ముహూర్తాన్ని పురస్కరించుకొని శ్రీ శ్రీ ధర్మసస్త్ర అయ్యప్ప పంచలోహ విగ్రహానికి ఘనంగా అభిషేకాలు, మహా అన్నదానం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలోనూ ఆలయ అర్చకులు ఫ్రాన్స్ సతీష్ శివాంకి ల పూజా నిర్వహణలో ప్రస్తుత పదునెట్టాంబడి అలంకరణలో 18 కలుశాలపై నూతన వస్త్ర పూల మాలలు కుంకుమ పసుపు గంగా అభిషేకాలతో స్వామివారి పంచలోహ విగ్రహాన్ని శిరస్సుపై ధరించి స్వామివారి నామ స్మరణ శరణు ఘోషతో పదినెట్టాంబడి పై అధిష్టానం చేయగా తేనె పాలు పెరుగు చక్కెర పలు రకాల పంచామృతాలు అభిషేకాలు చేయగా అలంకార ప్రియుడుగా పుష్పాభిషేకం చేస్తూ స్వామివారికి నైవేద్యం సమర్పించగా భక్తులు మహా అన్నదానంలో పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమంలో అధ్యక్షులు సైఫా సురేష్ మాట్లాడుతూ ఈరోజు ఉత్తరాషాడ నక్షత్రం పురస్కరించుకొని దాతగా మాదాపూర్ చంద్రశేఖర్ రాజ్యలక్ష్మి లను అభినందిస్తూ తదుపరి ప్రతి మాసం యందు రాబోవు ఉత్తరాషాడ నక్షత్రం రోజున స్వామివారికి పడిపూజ మహోనదనం నిర్వహించడం ఆలయ కమిటీ నిర్ణయాన్ని అభినందిస్తూ విజయవంతం చేయాలని భక్తులను కోరారు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న వారు మాదారం చంద్రశేఖర్ గుప్తా రాజ్యలక్ష్మి సైఫా సురేష్ దొడ్డ రవీందర్ గుప్తా రాధిక,శ్రీరామ్ ఈశ్వరయ్య ఇరుకుల్ల వీరలింగం, వంగేటి గోవర్ధన్ గుప్తా ఇరుకుల్లా కోటేశ్వర్ చకిలం కృష్ణమూర్తి శారద బొద్దుల దివాకర్ అనంతలరాం నారాయణ, మల్యాల రాజు శ్రీలత దొడ్డ వేణు ఆకుల ప్రభాకర్ బండారుపల్లి చెంచారావు పాలకుర్తి శ్రీనివాస్ ఆలయ గురుస్వాములు అర్చకులు గుమస్తా దేశి రాము మరియు దాతలు భక్తులు పాల్గొన్నారు.



# ఘనంగా సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలు

**హసన్ పర్తి, ఫిబ్రవరి-15(ప్రజాజ్యోతి):** భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) హసన్పర్తి మండల కమిటీ సభ్యురాలు వేలు రజిత ఆధ్వర్యంలో ఆదివాసీ సామాజిక హక్కుల కోసం పోరాడిన గొప్ప నాయకుడు సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలు పలివేల్పుల మార్క్స్ కాలనీలో శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగావేలు రజిత మాట్లాడుతూ సేవాలాల్ మహరాజ్, ప్రత్యేకంగా బంజారా సమాజం హక్కుల కోసం పోరాడి, సమానత్వం, సమాజిక న్యాయం కోసం పాటుపడ్డ మహానుభావుడు. ఆయన చూపించిన మార్గం నేడు కూడా ఆదివాసీ, దళిత, అణగారిన వర్గాల పోరాటాలకు మార్గదర్శకం. ప్రభుత్వాలు సేవాలాల్ మహరాజ్ ఆశయాలను గౌరవించాలంటే ఆదివాసీ, గిరిజనుల హక్కులను పరిరక్షించి, వారి భూమి, జీవన విధానాన్ని కాపాడేందుకు ముందుకు రావాలి. కానీ, కార్పొరేట్ ప్రయోజనాల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీలను వారి హక్కుల నుండి దూరం చేస్తూ, వారి ఆస్తులను లూటీ చేయడానికి ప్రయత్నిస్తున్నాయి. సీపీఎం అందుకు తీవ్రంగా వ్యతిరేకిస్తూ, ఆదివాసీ హక్కుల పరిరక్షణకు పోరాటాన్ని ఉధృతం చేయనున్నదని ఈ సందర్భంగా ప్రకటిస్తోంది. సేవాలాల్ మహరాజ్ ఆశయాలను నెరవేర్చేందుకు, సీపీఎం ప్రజలతో కలిసి పోరాడుతుంది! అన్నారు ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యురాలు పద్మ శాఖ సభ్యులు కాలనీవాసులు అంగోత్ రమేష్, ముఖ్య గాంధీ, బానోత్ శివాజీ స్వరూప, సాలమ్మ,, సునీత మోతిలాల్ తదితరులు పాల్గొన్నారు.



# బతుకమ్మ విగ్రహం ఏ ఐదు లక్షలు?

**విగ్రహం ఏర్పాటు కోసం ఐదు లక్షల ఏంటి? అంటున్న జనం**

**కమలాపురం గ్రామంలో విగ్రహానికి అంత ఖర్చా? అని ప్రజల ఆగ్రహం**

**మంగపేట, ఫిబ్రవరి 15(ప్రజా జ్యోతి ):** మంగపేట మండలం కమలాపురం గ్రామపంచాయతీ గోదావరి ఒడ్డున గత అక్టోబర్ లో దసరా ఉత్సవాల సందర్భంగా బతుకమ్మ విగ్రహం ఏర్పాటు చేయాలని గ్రామసభలో తీర్మానం చేశారు. ఈ తీర్మానం ప్రకారం కొంతమంది దాతల సహాయం, గ్రామ పంచాయతీ నిధులతో విగ్రహం ఏర్పాటు చేయాలని అనుకొన్నారు. దాని ప్రకారం విగ్రహం ఏర్పాటు చేశారు కాని అవిగ్రహానికి ఐదు లక్షలు ఖర్చు అవటం ఏంటి ? అని పలువురు అనుకొంటున్నారు. కాని విగ్రహ ఏర్పాటు చేసే సమయంలో కొంతమంది దాతలు కూడా కొన్ని నిధులు ఇచ్చారు అని ప్రజలు కొంతమంది నాయకులు అంటు న్నారు . అనుకొన్న ప్రకారం మట్టి చదును చేయడం చేసి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. దీనికి గత పంచాయతీ కార్యదర్శి తీర్మానం ప్రకారం నాలుగు నుండి ఐదు లక్షల వరకు గ్రామంలోని ఒక వ్యక్తి పేరు మీద ఏఈ ఎంబి రికార్డ్ చేశారు అని సమాచారం కేవలం బతుకమ్మ విగ్రహానికి అంత పైసలు ఖర్చు చేయటం ఏంటి అని పలువురు గుసగుసలాడు తున్నారు. కేవలం అవ్యక్తి యొక్క స్వలాభం కోసం గ్రామపంచాయతి నిధులను ఎక్కువ మొత్తంలో ఖర్చు చేసారనే విమర్శలు ఉన్నాయి. ఈ విగ్రహ నిర్మాణానికి తీర్మానం చేసి ఎం బి రికార్డ్ చేసిన ఏ ఈ కూడా చిన్న పనిని లక్షల్లో బిల్ చేయటం ఏంటి అని అన్ని వర్గాల ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇలా లక్షల్లో నిధులు దుర్వినియోగం చేసే బదులు గ్రామ అభివృద్ధి కోసం ఖర్చు చేస్తే మంచిదని పలువురు ఆరోపిస్తున్నారు. దాతలు మరియు బిల్ట్ లో చేసే కాంట్రాక్టర్ కూ డా కొంత నిధులు కూడా ఇచ్చారు అని కొంత మంది చెపుతున్నారు. కావున ఇట్టి వాటి పై అధికారులు విచారణ జరిపి నిధులు దుర్వినియోగం కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే ఒడితల సతీష్ కుమార్..

**-కార్యక్రమానికి హాజరైన ఇంద్రానగర్ దామెర బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు అంబాల రాజు కుమార్.**

**-సాతూరి చంద్రమౌళి సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్.**



**ఎల్కతుర్తి ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి)** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం దామెర గ్రామానికి చెందిన గబ్బేట స్వామి (ఇంద్రానగర్ గ్రామపంచాయతీ కార్యదర్శి) కీర్తనల వివాహము హుజురాబాద్ పట్టణంలోని సాయిరూప ఫంక్షన్ హాల్ లో వివాహ వేడుకలు జరగగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వోడితల సతీష్ కుమార్ వారితో సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్ ఇంద్రనగర్ గ్రామ శాఖ అధ్యక్షులు అంబాల రాజకుమార్ దామెర గ్రామ శాఖ అధ్యక్షులు సాతూరి చంద్రమౌళి బిఆర్ఎస్ నాయకులు పాటి భగవాన్ గౌడ్ ఇంద్రనగర్ బిఆర్ఎస్ నాయకులు ప్రజలు ఈ వివాహ వేడుకలకు హాజరయ్యారు.

# టేకుమట్ల మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**టేకుమట్ల , ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి ):** టేకుమట్ల మండల కేంద్రంలో శనివారం రోజున కాంగ్రెస్ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్ అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలసమావేశానికి భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయాన్ని ప్రారంభించి ఏఆర్ఎంఆర్ గార్డెన్లో ఏర్పాటు చేసినటువంటి కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పునర్నిర్మాణం చేసేందుకు కృషి చేస్తుందని చెప్పారు. నీతి నిజాయితీ గల కార్యకర్తలను గుర్తించి పార్టీ బలోపేతానికి కృషి చేసేందుకు రాబోయే స్థానిక ఎన్నికలలో ప్రతి ఒక్క కార్యకర్త గెలుపు కోసం ప్రయత్నం చేయాలని కాంగ్రెస్ జెండా ఎగరాలని రాబోయే రోజులలో కాంగ్రెస్ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రజలలోకి తీసుకెళ్లాలని పాత కొత్త అని తేడా లేకుండా కలిసికట్టుగా పనిచేయాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఐత ప్రకాష్ రెడ్డి, రాష్ట్రఅధికార ప్రతినిధి గాజర్ల అశోక్, మాజీ జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, జిల్లా, మండల నాయకులు ముఖ్య కార్యకర్తలు తదితరులు పాలుగోన్నారు.

# ఐఎన్ టియుసి ఉత్తమ కార్మిక నేతలుగా గుర్రం ఉదయ భాస్కర్ దండు రాంచందర్

**-అభినందించిన 327 ములుగు జిల్లా నాయకులు**

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్(ప్రజా జ్యోతి):** ఐఎన్ టియుసి అనుబంధం విద్యుత్ శాఖ 327 కార్మిక యూనియన్ జాతీయ అధ్యక్షుడు సంజీవరెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఉత్తమ కార్మిక నేతలను గుర్తించి వారు 327 యూనియన్ కోసం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను, వారు చేసిన కృషిని దృష్టిలో ఉంచుకొని ఉత్తమ కార్మిక నేత అవార్డులను ప్రదానం చేయడం జరిగింది. అందులో భాగంగా ములుగు రీజినల్ అద్యక్ష కార్యదర్శులు దండు రాంచందర్, గుర్రం ఉదయ భాస్కర్ లకు ఐఎన్ టియుసి జాతీయ అధ్యక్షుడు సంజీవ రెడ్డి చేతులమీదుగా ఉత్తమ కార్మిక నేత అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఐఎన్ టియుసి 327 ములుగు జిల్లా నాయకులు రీజినల్ ప్రెసిడెంట్ దండు రాం చందర్, రీజినల్ సెక్రటరీ ఉదయ భాస్కర్ లకు ములుగు జిల్లా కార్మికలోకం తరపున అభినందనలు తెలిపారు.




# అసంపూర్తి ప్రభుత్వ పనులకు బిల్లులు నిలుపుదల చేయాలి

**- అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలి**

**- ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం**



**వాజేడు, ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వాజేడు మండలంలో అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించకుండా, నాసిరకంగా పనులు చేపట్టి, అసంపూర్తిగా చేసిన పనుల బిల్లులను నిలుపుదల చేయాలని, తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం వాజేడు మండల కమిటీ ఆధ్వర్యంలో తహసిల్దార్ శ్రీనివాసరావు కు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి విజయ కి శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు జెజ్జరి దామోదర్ మాట్లాడుతూ 2022వ సంవత్సరం నుండి 2024వరకు పలు అభివృద్ధి పనులైన మన ఊరు మన బడి, అమ్మ ఆదర్శ పాఠశాలలు, గ్రామాలలో సిసి రోడ్లు, నిర్మించేందుకు పనులు దక్కించుకున్న గుత్తేదారులు అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించకుండా పనులు చేపట్టి సంవత్సరాలు గడుస్తున్నా, పనులు పూర్తి చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని, అరకొర పనులు చేసి అధికారులను ప్రసన్నం చేసుకొని బిల్లులు పొంది ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నారని అన్నారు. అసంపూర్తిగా ఉన్నటువంటి అభివృద్ధి పనులను అధికారులు ప్రత్యక్షంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి, పూర్తిస్థాయిలో పనులు పూర్తయినటువంటి వాటికి మాత్రమే బిల్లులు చేయాలని, అసంపూర్తిగా ఉన్నటువంటి పనులకు బిల్లులు నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. లేని యెడల గ్రామాలలో ప్రజలను సమీకరించి ఆందోళన పోరాటాలు చేస్తామని, వారికి అండదండలు అందిస్తున్న అధికారులపై ఉన్నత అధికారులకు పిర్యాదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బచ్చల కృష్ణబాబు, పాల్గొన్నారు.

# మిర్చికి కనీస మద్దతు ధర ఇవ్వాలి



**మరిపెడ, ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి):** మిర్చి పంటకు కనీస మద్దతు ధర 25 వేలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సిపిఎం మహబూబాబాద్ జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ అల్వాల వీరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో సిపిఎం మండల కమిటీ సమావేశం కందల రమేష్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యగా అత్యధిక హాజరైన అల్వాల వీరయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులు పండించిన దారుణంగా పడిపోతుందని జెండాకి 25000 ఉండే ఉండాల్సిన పరిస్థితి నుంచి 12 వేలకు తగ్గించే వ్యాపారులు గిట్టుబాటు ధరలు లేకుండా చేస్తున్నారు. రాష్ట్రంలో రైతు ఆత్మహత్యలు జరుగుతున్న నిమ్మకు నీరు ఎత్తినట్లుగా వ్యవహరిస్తున్నాయి మిర్చి బోర్డు ఏర్పాటు చేసి మద్దతు ధర నిర్ణయించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేయడంతో పాటు మార్కెట్ ద్వారా మిర్చి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని వారు అన్నారు తగ్గించడం రైతుల నుండి సరుకు వ్యాపారులు చేరిన తర్వాత ధరణి చేయడం ప్రతిఏం జరుగుతుంది కాంగ్రెస్ మేనిఫెస్టో మిరప పంట పెంటాకు కనీస మద్దతు ధర 15 వేల రూపాయలు ఇస్తామని ప్రకటించారు ఒకవైపు వ్యవసాయ ఖర్చులు పెరిగాయి మరోవైపు దిక్కుబడులు బాగా తగ్గాయి. 41 రావాల్సి ఉండగా రీమిక్కితకాల వల్ల ఎకరాకు 12 గంటలు తగ్గింది రైతులకు ఎకరాకు పెట్టుబడి 1.5 లక్షల నుంచి రెండు లక్షల వరకు పెట్టారు ప్రస్తుతం ఉన్న మార్కెట్ ప్రకారం పెట్టుబడి కూడా రాని పరిస్థితి ఉంది దీంతో రైతులు ఆందోళన చేస్తున్నారు రాష్ట్ర మార్కెటింగ్ శాఖ జోక్యం చేసుకొని కింటాకు 25000 ధర ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ మార్కెట్లో ప్రభుత్వ నియంత్రణ పెరగాలి అంతర్జాతీయ మార్కెట్ మిరప మంచి ధర ఉన్నప్పుడు వ్యాపారులకు పోటీగా మార్కెట్ ద్వారా 25000 కింటాకు కొనుగోలు చేసినటువంటి ఎలాంటి నష్టం రాదు రాష్ట్ర ప్రభుత్వం జగన్ తీసుకొని రైతులు నష్టపోకుండా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. మండల కమిటీ సభ్యులు బాణాల రాజన్న ,కందాల రమేష్, బోడపట్ల రాజశేఖర్, దంతు మమత ఉప్పలయ్య పాల్గొన్నారు.

## జాకారంలో కాంగ్రెస్ నాయకుల కబ్జా..?

**- మంత్రి అండదండలతో పనులు చేస్తున్నారు**

**- రెండుసార్లు ప్రజావాణిలో దరఖాస్తు చేసినా స్పందన కరువు**

**- ఆరోపించిన మాజీ సర్పంచ్ దాసరి రమేష్**



ములుగు జిల్లా ములుగు మండలం జాకారం గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ గ్రామపంచాయతీ భూమిని కొందరు కబ్జా చేసే ప్రయత్నం చేస్తుండగా, జాకారం మాజీ సర్పంచ్ దాసరి రమేష్ డిసెంబర్ నెలలో జిల్లా కలెక్టర్ కు ప్రజావాణిలో దరఖాస్తు చేశారు. కలెక్టర్ ప్రజావాణి దరఖాస్తును పరిశీలన చేస్తామని తెలిపినట్లు మాజీ సర్పంచ్ దాసరి రమేష్ మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గత డిసెంబర్ లో కలెక్టర్ కు ఇచ్చిన ఫిర్యాదుతో పనులు ఆగినా..మళ్లీ జనవరిలో షెడ్డు నిర్మాణం చేస్తుండగా రెండవసారి ప్రజావాణిలో దరఖాస్తు చేసిన కలెక్టర్ ఆర్డీఓను పరిశీలన చేయమని తెలుపగా తాత్కాలికంగా పనులు నిలిపివేసినట్లు పేర్కొన్నారు. తిరిగి మళ్లీ ఫిబ్రవరి 14న రాత్రి దొంగ చాటున కాంక్రీట్ బెడ్లు వేస్తూ నిర్మాణం చేస్తుండగా సంబంధిత జాకారం పంచాయతీ కార్యదర్శికి ఫిర్యాదు చేయగా..మాకు మంత్రి లెటర్ ఇచ్చారు..ఎవరికి చెప్పుకుంటావో..చెప్పుకోపో అంటూ బెదిరించారంటూ తెలిపారు. కాగా ఫోన్ ద్వారా మాజీ సర్పంచ్ రమేష్ ఆర్డిఓకు తెలుపగా వెంటనే పనులు నిలిపివేస్తామని చెప్పినప్పటికీ పనులు కొనసాగిస్తూ..షెడ్డు నిర్మాణం సైతం పూర్తి చేస్తున్నారని పేర్కొన్నారు. గత పంచాయతీ పాలకవర్గం ఈ భూమిని గ్రామ పంచాయతీ తరపున షెటర్లు నిర్మాణం చేసి వ్యాపార సంస్థల నిమిత్తం కిరాయికి ఇవ్వడానికి తీర్మానం చేసినట్లు ఆయన తెలిపారు. అప్పటికే జాతీయ రహదారి (హైవే)రోడ్డు వెడల్పు కార్యక్రమం జరగడంతో రోడ్డు పనులు పూర్తయినాక చేద్దామని చూసినట్లు తెలిపారు. ఇంతలో సర్పంచుల పదవీకాలం ముగిసి ప్రభుత్వం మారేసరికి కాంగ్రెస్ నాయకుల కండ్లు ఈ భూమిపై పడి ఎవరేమి చేస్తారో చేసుకోండి..మాకు మంత్రి అండ ఉందంటూ ఆక్రమణ చేస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా జిల్లా,మండల అధికారులు స్పందించి గ్రామ పంచాయతీ భూమిని కాపాడాలని,లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలకు దిగుతామని మాజీ సర్పంచ్ దాసరి రమేష్ హెచ్చరించారు.

## పరిపాలన చేత కాకనే అక్రమ అరెస్టులు.

**రాయపర్తి , ఫిబ్రవరి 15(ప్రజాజ్యోతి):**

బి. ఆర్.ఎస్ .కార్యకర్తలపై పెట్టిన అక్రమ అరెస్టులు ఆపాలని మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. శనివారం రాయపర్తి మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ లో అక్రమంగా అరెస్టు చేసిన బి.ఆర్.ఎస్ కార్యకర్తలను పోలీస్ స్టేషన్లో కలిసి మాట్లాడారు. రాయపర్తి మండలం మైలారం గ్రామానికి చెందిన బి. ఆర్. ఎస్ పార్టీ కార్యకర్తలను శనివారం అక్రమంగా అరెస్ట్ చేసి కోర్టు లో హాజరు పర్చిన రాయపర్తి పోలీస్ లు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసమర్థ ప్రభుత్వం పాలనా చేత కాక ప్రతిపక్షం లోని నాయకులను, కార్యకర్తలను ఇబ్బందుల కు గురి చేసి రాక్షస ఆనందం పొందుతున్నారు ఇలాంటి చర్యలు మంచిది కాదు అని హెచ్చరించారు. అక్రమంగా అరెస్ట్ చేసిన బి. అర్. ఏస్ .కార్యకర్తలను పోలీస్ స్టేషన్ కి వెళ్లి కలిసి వారికి ధైర్యం చెప్పారు. పోలీసులు వారిని కోర్టు కు పంపగా న్యాయస్థానంలో బెయిల్ మంజూరు అయింది. చివరకి న్యాయమే గెలిచింది అని అన్నారు. సార్ ఫౌండేషన్ చైర్మన్ టిఆర్ఎస్ జిల్లా నాయకులు శ్రీనివాస్ రెడ్డి, ఎలమంచి శ్రీనివాస్ రెడ్డి, మధుకర్ రెడ్డి పాల్గొన్నారు.




# ఆకాశవాణి పాత్ర అద్వితీయం...

**- రేడియో కిసాన్ దినోత్సవం**

**- ఉత్తమ రైతులకు సన్మానం**



**హనుమకొండ జిల్లా ప్రతినిధి: ఫిబ్రవరి 15, ప్రజా జ్యోతి.**

రేడియో కిసాన్ దినోత్సవం పురస్కరించుకొని ఆకాశవాణి వరంగల్ కేంద్రంలో శనివారం ఉదయం ఆదర్శ రైతుల సత్కార కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ దిలీప్, మున్సిపల్ శాఖ చీఫ్ హార్టికల్చర్ ఆఫీసర్ రమేష్, వ్యవసాయ శాఖ సాంకేతిక అధికారి కమలాకర్ పాల్గొన్నారు. ఆకాశవాణిలో రైతు సోదరుల కోసం ఉద్దేశించిన కిసాన్ వాణి కార్యక్రమాలు ప్రారంభమైన రోజుని కిసాన్ దినోత్సవం గా పరిగణిస్తూ ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 15వ తేదీన రేడియో కిసాన్ దినోత్సవం గా ఆకాశవాణి జరుపుకుంతుంది. ఈ సందర్భంగా పూర్వపు వరంగల్ జిల్లా నలుమూలల నుంచి అభ్యుదయ రైతులలో కొందరిని ఎంపిక చేసి పదిమంది ఉత్తమ వ్యవసాయదారులుగా గుర్తించి ఘనంగా సత్కరించుకున్నది. వీరిలో మహిళా రైతుల కూడా ఉండటం విశేషం. వ్యవసాయ శాఖ అధికారులు జిల్లాలోని ప్రతి ప్రాంతానికి వెళ్లే ప్రయత్నం చేసిన కొత్త వంగడాల వివరాలని,వ్యవసాయంలో అనుసరించాల్సిన మెలకువలని చేరవేయడంలో ఆకాశవాణి సంపూర్ణంగా తమ పాత్ర నిర్వహిస్తున్నదనీ పేర్కొన్నారు. వరంగల్ ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం ప్రిన్సిపల్ సైంటిస్ట్ దిలీప్ మాట్లాడుతూ ఎన్ని చైతన్య యాత్రలు ఎవరు నిర్వహించిన వ్యవసాయం కోసం ఆకాశవాణి నిర్వహించే పాత్ర సమున్నతమైనదని అన్నారు. వ్యవసాయ పరిశోధనా స్థానం శాస్త్రవేత్తలతో ఆకాశవాణి కి గల అనుబంధాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈ సభలో పలువురు రైతు సోదరులు అడిగిన సందేహాలకు జిల్లా అధికారులు తగిన సలహాలు సూచనలు అందించారు. ఈ కార్యక్రమం ఆకాశవాణి కిసాన్ వాణి విభాగం అధికారి బొంపల్లి నరేష్ కుమార్ తొలిపాలుకలతో ప్రారంభం కాగా... ఆకాశవాణి ప్రోగ్రాం హెడ్ ఇల్లందుల రవికుమార్ మలి పలుకులతో ముందుకు సాగింది. విద్యా వినోదం వ్యవసాయం సమపాళ్ళుగా అందించిన ఆకాశవాణి ఎప్పుడూ కూడా వ్యవసాయ కార్యక్రమాల కోసం తొలి ప్రాముఖ్యతనిస్తుంది అని తెలియజేశారు. అడవి రాజబాబు కార్యక్రమ వ్యాఖ్యాతగా వ్యవహరించి సభను ఆద్యంతం ఆసక్తికరంగా నిర్వహించారు. కిసాన్ వాణి కార్యక్రమాలను సమర్పించే వ్యాఖ్యాతలు డాక్టర్ పశుల ఎల్లయ్య, చిరంజీవి, ఆర్షం సదానందం, పంకజ్ మోహన్ లను కూడా ఈ సందర్భంగా ఆకాశవాణి ఘనంగా సత్కరించింది. యాద ఉషశ్రీ వందన సమర్పణతో సభ సంపన్నమయింది. ఈ రేడియో కిసాన్ దినోత్సవ వేడుకలో ఆకాశవాణి సిబ్బంది శివశంకర్, శ్రీనివాసాచార్య, వెంకటరమణ, శ్రీనివాస రాజు, ఉషశ్రీ, రామమూర్తి, విజయ లక్ష్మి, రామ మోహన్, చందు, స్వప్న, రమేష్, మొగిలి, సుధాకర్, అశోక్, ఎలిషా, సరిత, అనిల్ ప్రసాద్, పరాంకుశం శ్రీనివాస్, పాల్గొన్నారు.




# తప్పులతడుకగా కులగణన సర్వే నివేదిక

**- భూపాలపల్లి జిల్లా బిసి జెఎసి నాయకులు జంగిలి శ్రీనివాసరావు**

**గణపురం ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి):**

గణపురం తప్పుల తడుకగా కులగణన సర్వే నివేదిక ఉందని, రాజకీయ, విద్యా, ఉద్యోగాలలో బిసి లకు అన్యాయం చేసే దిశగా రేవంత్‌రెడ్డి సర్కార్ కుట్రలు పన్నుతోందని భూపాలపల్లి బిసి జెఎసి నాయకుడు,జం గిలి శ్రీనివాసరావు విమర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2011 గణాంకాల ప్రకారం తెలంగాణా జనాభా 3.50 కోట్లు ఉండగా, 14 యేళ్ల తర్వాత చేపట్టిన రేవంత్ సర్కార్‌లో చేపట్టిన కుల గణన సర్వే లో 3.54 కోట్లుగా చూపించారన్నారు. కేవలం నాలుగు లక్షలు మాత్రమే బీసీలు పెరిగినట్లుగా చూపించడం హాస్యాస్పద ంగా ఉందన్నారు. సర్వేలో 46.25 శాతం తగ్గించి చూపించారని ఆరోపించారు. ఈ డబ్ల్యుఎస్ ప్రకారం 10 శాతం కాపాడుకునే కుట్రలో భాగంగా సర్వే రిపోర్టును బయటపెట్టారని పేర్కొన్నారు. 2014లో 7 శాతం ఉన్న ఓసీ జనాభాను ప్రస్తుతం 15.79 శాతం పెంచి చూపిం చారన్నారు. సర్వే తప్పుల తడుక ప్రభుత్వం డొల్లతనానికి నిదర్శనమ న్నా రు. బీసీలను పూర్తిగా అణగదొక్కే కుట్ర జరుగుతోంద న్నారు. బీసీ రిజర్వేషన్ పూర్తిగా గందరగో ళం చేసే దిశగా ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని విమర్శించారు. బీసీలకు న్యాయం జరిగే వరకు కాంగ్రెస్‌పై పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అలాగే ఈ తప్పుల నుండి తప్పించుకో వడానికి ప్రభుత్వం ఈనెల ఫిబ్రవరి 16 వ తేది నుండి 20వ తేదీ వరకు రాష్ట్ర ప్రభుత్వం కులగణన రీ సర్వే నిర్వహించనున్నదని తెలిపారు. అధికారులకు సరైన సమాచారం ఇచ్చి అధికారులకు సహకరించాలని, అలాగే కులము, విద్య అర్హతలు, పిల్లలు, మొదలగు ఇతర అంశాల గురించి వారు అడిగిన విషయాలకు తగిన సమాచారం ఇచ్చి అధికారులకు సహకరించాలని, అలాగే సర్వే చేసే అధి కారులు కూడా సర్వే చేసే ముందు వారికి ముందస్తుగా సమాచారం ఇచ్చి నేరుగా వారి ఇంటి వద్దకు వెళ్లి సర్వే చేపట్టాలని ప్రజలకు, అధికారులకు విన్నవించుకు న్నారు. ఒకవేళ సర్వే చేసే అధికారులు ఇంటి వద్దకు రాలేని పరిస్థితి ఉంటే వార్డు ప్రజలు



మొన్నటి కుల గణన సర్వేలో పాల్గొనని వారు నేరుగా మున్సిపల గ్రామప ంచాయతీ కార్యాలయానికి వెళ్లి మీయొక్క కుల గణన సర్వే సమాచారాన్ని అధికారులతో నమోదు చేయించుకోగల రని అన్నారుమొన్న జరిగిన ప్రజా పాలనలో అర్హులైన వారు కొత్త రేషన్ కార్డులు, అలాగే రేషన్ కార్డులో నూతన పేర్లు నమోదు చేసుకోవడం కోసం దరఖాస్తు చేసుకు న్నవారు, మళ్లీ మీ సేవ కేంద్రాలలో కూడా కొత్త రేషన్ కార్డుల కోసం, పాత రేషన్ కార్డులో కొత్త పేర్లు నమోదు చేసుకోవడానికి మీసేవ కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవాలని, కుల గణనలో పాల్గొనని వారు సర్వేలో పాల్గొని అధికారులకు సహకరించాలని విన్నవించారు.

## భోగ్ బండారో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించిన చిన్న బంజర తండావాసులు

**గార్ల, ఫిబ్రవరి 15(ప్రజాజ్యోతి):**

బంజారాల ఆరాధ్య దైవం శ్రీ శ్రీశ్రీ సంత్ సేవలాల్ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని బానోత్ మోతిలాల్ ఆధ్వర్యంలో చిన్న బంజారా గ్రామపంచాయతీలోని హనుమాన్ టెంపుల్ నందు భోగ్ బండారో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న బంజారా సేవా సమితి వ్యవస్థాపకులు, ఐక్యరాజ్యసమితి సభ్యులు జోగ్రామ్ తేజావత్ సేవాలాల్ మహారాజ్ జీవిత చరిత్రను, బంజారాల చరిత్రను ఉద్దేశించి మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ బానిస బతుకుల విముక్తికై పోరాడి బంజారాలను ఒక తాటిపైకి తీసుకొచ్చి,ఎదురూండి పోరాడే ధైర్యాన్ని, బంజారా జాతి తలెత్తుకుని తిరిగేలా ప్రతి బంజారాల జీవితంలో వెలుగు నింపిన త్యాగమూర్తి మన సేవాలాల్ మహారాజ్ అని గ్రామస్తులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో బానోత్ పంచిం రామ్,మోతిలాల్, బాలు, తులసీదాస్, రమేష్,రామల్, లక్ష్మణ్, హరి,రమేష్, భాను,సురేష్ బిచ్చ,నరేష్,ప్రశాంత్, చారి, వీరభద్రం, సైదులు, మహేష్, కుర్ర హేమ, హిరాలాల్, మానిచంద్, చాంద్మల్, బాలాజీ, ప్రసాద్ పాల్గొన్నారు.



## సేవాలాల్ మహారాజ్‌ని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలి.

**రేగొండ ఫిబ్రవరి 15(ప్రజాజ్యోతి):**

రేగొండ మండలంలోని రామన్నగూడెం తండా గ్రామం లో నవ చైతన్య యూత్ ఆధ్వర్యంలో బంజారాల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ ముందుకు వెళ్లాలని రేగొండ మండలం రామన్నగూడెం తండా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపేందర్ అన్నారు సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి వేడుకలు రామన్నగూడెం తండా పాఠశాల ఆవరణలో ఘనంగా జరిగాయి. ముందుగా సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూల మాలవేసి అనంతరం నవచైతన్య అధ్యక్షులు రాజేందర్ నాయక్ మాట్లాడుతూ అహింసా సిద్ధాంతాన్ని కాకుండా సేవాలాల్ మహారాజ్ బంజారా జాతి సన్మార్గంలో నడవడానికి కృషి చేశారని, వారి బోధనలు ప్రతి ఒక్కరిలో స్ఫూర్తిని కలిగిస్తాయని పేర్కొన్నారు. రవీందర్ నాయక్ మాట్లాడుతూ బంజారాలు సేవాలాల్ మహారాజ్ ను ఆదర్శంగా తీసుకుని ముందుకు వెళ్లాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వారి జయంతి ని అధికారికంగా నిర్వహించాలని పాఠ్యపుస్తకాలలో వారి జీవిత చరిత్ర పొందు పరచాలని అన్నారు. పాఠశాల విద్యార్థులకు పండ్లు స్వీట్లు పంపిణీ చేశారు. రవీందర్, అంగన్వాడి టీచర్ సరస్వతి, ఉపాధ్యాయులు సలీం, వినోద్, రాజు నాయక్, శివ, విజేందర్, లక్ష్మణ్, అఖిల్, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

